**BRICS పాలసీ ప్లానింగ్ డైలాగ్, పాట్నా, బీహార్ (25-26 జులై, 2016)**

జులై 20, 2016

2016 లో BRICS కు చైర్ గా, BRICS పాలసీ ప్లానింగ్ డైలాగ్ ను భారత్ లోని బీహార్ రాష్ట్రం రాజధాని అయిన పాట్నా లో 26 జులై, 2016 న నిర్వహించే అవకాశాన్ని భారత ప్రభుత్వ విదేశాంగ శాఖ పొందింది. రష్యా అధ్యక్షత లో 2015 లో మొదలైన ఈ పాలసీ ప్లానింగ్ చర్చలు ఈ సంవత్సరపు థీమ్ అయిన 'బాధ్యతాయుత, అందరిని కలుపుకున్న మరియు సంయుక్త పరిష్కారాల నిర్మాణం' తో చర్చలని మరింత ముందుకు తీసుకువెళ్ళగలవు. పాట్నా లో విదేశాంగ సఖ అధికార విదేశాంగ విధానానికి సంబంధించిన కార్యక్రమాన్ని నిర్వహించడం ఇది మొదటి సారి.

అంతర్జాతీయ పరిస్థితులపై వ్యూహాత్మక అంచనాలు మరియు రోజువారి దౌత్య వ్యవహారాలకు దూరంగా, ప్రతి దేశం లోని ప్రాంతీయ పరిస్థితులు మరియు అక్కడి పోకడలపై చర్చలకు ఈ BRICS పాలసీ ప్లానింగ్ డైలాగ్ అవకాశం కల్పిస్తుంది. అంతర్జాతీయ పాలనలో BRICS పాత్ర, BRICS ఫోరం లో కొనసాగుతున్న సహకారం మరియు BRICS దేశాలలోని సారూప్య రంగాలను కనుగోనటం చర్చ చేయాల్సిన అంశము. ఈ డైలాగ్ BRICS దేశాలు అనుసరిస్తున్న విదేశాంగ విధానాల రూపకల్పన మరియు అంచనాలలోని ఉత్తమ విధానాలను పంచుకొనే విషయాన్నీ కూడా చర్చిస్తుంది.

Mr మిచెల్ అర్స్లానియన్ నెతో (డిప్యూటీ హెడ్ ఆఫ్ పాలసీ ప్లానింగ్ ఆఫ్ బ్రెజిల్), Mr ఒలేగ్ స్తేపనోవ్ (హెడ్ ఆఫ్ పాలసీ ప్లానింగ్ ఆఫ్ రష్యా), Mr సంతోష్ ఝు (జాయింట్ సెక్రటరీ పాలసీ ప్లానింగ్ ఆఫ్ ఇండియా), Mr వాంగ్ వేన్బిన్ (ఆక్టింగ్ DG పాలసీ ప్లానింగ్ ఆఫ్ చైనా) మరియు Mr డేవిడ్ మల్కంసన్ (చీఫ్ డైరెక్టర్ రీజినల్ ఆర్గనైజేషన్స్ ఆఫ్ సౌత్ ఆఫ్రికా) తమ తమ ఫారిన్ ఆఫీస్ డెలిగేషన్లకు నేతృత్వం వహిస్తారు.